"రాత్రంతా దట్టంగాపట్టిన మంచు లో తడిచి. పొద్దుటే లేయెండలో బద్ద కంగా వళ్ళు విరుచుకొనే మల్లెల్ని చూస్తే నాకు చాలాఇష్టం, కానీ వచ్చి న చిక్కేమిటంటే మల్లెలు వేసవిలోనే పూస్తాయి. మంచుకురిసే శీతాకాలంలో పూయవు. ఈ విషయమై దేముణ్ణి టేస్ట్ లెస్ క్రియేటర్ అని చాలాసార్లు తిట్టు కున్నాను. కానీ మిమ్మల్ని చూసిన తర్వాత దేముడికూ్కడా టేస్ట్ వుందనీ, మిమ్మల్నిసృష్టిస్తున్నప్పుడు తను క్రితం సారి చేసినతప్పుని సరిదిద్దుకొనే ప్రయత్నం చాలా గట్టిగా చేసేడనీ, మంచు లోని తెల్లదనం. మల్లెలోని నాజూకు దనం రంగరించి...."

"మళ్ళీ ఈసారి ఎవర్ని చెడగొడ్తు న్నావ్?" భుజంవెనకనుంచి సుబ్బారావ్ కంఠం వినబడటంతో విశ్వాస్, కలం బల్లమీద పడేసేడు ఇక వాడుండగా కలం సాగదు.

"కొత్తపిచ్చుకా?"

విశ్వాస్ నవ్వేడు

సుబ్బారావ్ని చూస్తే అతనికి నవ్వొ స్తూందిచేతకాని తనాన్ని మంచితనం గా ముసుగులేసుకున్న వాళ్ళు.

సుబ్బారావ్ మంచివాడు. సిగరేట్ తాగడు పేకాడడు. ముందుబెంచిల్లో కూర్చొని పాఠం శ్రద్ధగా వింటాడు. అమ్మాయిల పొడ గిట్టదు. వాడంటే విశ్వాస్‌కిజాలి. చిత్రమేమిటంటే, విశ్వా స్ అంటే కూడాను సుబ్బారావ్‌కిజాలే.

"అమ్మాయిలకి లేని ప్రిన్సిపల్స్ మనం పెట్టుకొని మడికట్టుకూర్చో వడంలో లాభంఏమిటి?" అనేది విశ్వాస్ వాదన.

"అలా సాగుచెయ్యటం ఎందుకు?"

"నువ్‌కాకపోతే ఇంకొకరు అదేస్థా నంలో ప్రవేశిస్తున్నప్పుడు నీవే ఎందుకు అనుభవించకూడదూ"

"అది క్షణీకమైన సుఖం"

"కాదు థ్రిల్" అంటాడు విశ్వాస్.

అనుభూతివేరు అదిప్రేమలో దొర కొచ్చు కానీ థ్రిల్‌కీ సంబంధంలేదు"

ఈవాదన ఎంతకీ తెగేదికాదు. జీవి తం అంటే స్థిరమైన అభిప్రాయం ఇద్ద రికీ వుంది. అందువల్ల అసూయకి



చోటు వుండేదికాదు అక్కడ. దీనికి తార్కాణం ఏమిటంటే రాత్రి ఏ పదింటికో ఏకరులోవచ్చి తలుపుతడ్తే ఆమెని గౌరవంగాఆహ్వానించి, అతను సెకండ్ షోకో వెళ్ళి విశ్వాస్‌ని మామూలుగా తెల్లవారు ఝామున పలకరించేవాడు సుబ్బారావు.

అందుకే వాళ్ళ స్నేహం మూడు సంవత్సరాల్నుంచీ నిర్విఘ్నంగా కొనసాగుతూంది.

◆ ◆ ◆

ఫైనలియర్‌లో సుబ్బారావ్ మారిపోయేడు. ఈమార్పు విశ్వాస్‌కి తొందర్లోనే తెలిసింది రూమ్‌మేట్ గనక.

ఇంతకుముందు అలంకరణలో ఏ




మాత్రం శ్రద్ధచూపించనివాడు. ఇప్పుడు అయిదునిముషాలు అద్దంముందు నిలబడ్తున్నాడు. మొదట్లో అర్థంకాలేదుగానీ, విశ్వాస్‌కి తొందర్లోనే తెలిసిపోయింది, సుబ్బారావ్.... ప్రేమలో.... పడ్డాడు!

విశ్వాస్ బాగా బలవంతం చేసిన మీదట అతడు చెప్పేడు.

"....అమ్మాయి పేరు స్వప్న"

"పేరు నిజంగా బావుంది. చదువుతూందా?"

"బి.యె. ఫైనలియర్"

విశ్వాస్ ఒక్కక్షణం ఆగి అన్నాడు-

ఎంతవరకూ వచ్చింది పరిచయం?"

"నిన్న మాట్లాడేను"

విశ్వాస్ నవ్వు ఆపుకొన్నాడు "ఇదేం ప్రేమరా?" అన్నాడు.

సుబ్బారావ్ మొహం చిన్నబోయింది "అనుభవంలేదుగా"అన్నాడు. విశ్వాస్‌కి ఛెళ్ళున కొరడాతో కొట్టినట్టయింది. అయితే

అలాంటి చెణుకులకు తొణికే స్నేహం కాదు వాళ్ళది.

"ఆ అమ్మాయి హాబీస్ ఏమిటి?"

"వీణ వాయిస్తుంది. అక్కడే పరిచయం అయింది"

ఈర్ష్య పడకుండా నవ్వేడు విశ్వాస్ "ఎక్సలెంట్ మరి పెళ్ళి—?"

"ఏదీ-ఆ అమ్మాయికింకా నాప్రేమ సంగతి చెప్పందే"

"ఆ అమ్మాయి సంగతికాదు నీ సంగతి చెప్పు"

అతడు విశ్వాస్ వైపు విచిత్రంగా చూసి, "పెళ్ళి చేసుకోవాలన్న ఉద్దేశ్యం లేనప్పుడు ప్రేమించటం దేనికి" అన్నాడు.

◆ ◆

"నాకు ఈ ప్రేమల మీద నమ్మకం లేదు సుబ్బారావ్. దానికీ ఆకర్షణకీ భేదంలేదు. కొద్దిగా ట్రైచేస్తే ఏ అమ్మాయి నైనా ప్రేమలోకి దింపొచ్చు. దీనికి ప్రేమ అన్న పేరు పెట్టుకోవటం అమాయకత్వం"

ఆఫీసు మేనేజర్ కోపంగా తనస్టెనోని గదిలోకి పిలిచాడు. "ఏమిటి? మా అబ్బాయితో ప్రేమ-పెళ్లి అంటున్నావట: నన్నే అడగవచ్చుగా?"

"సారీసార్! అదినాకు తోచనేలేదు. ఇప్పుడు టైమ్ మించిపోయింది మీ అబ్బాయిగారికి మాటిచ్చేశా!

---

సుబ్బారావ్ మాట్లాడలేదు. ఎటో చూస్తున్నాడు. మున్సిపల్ గోడమీద ఆ రోజు బ్రాకెట్ పెద్ద అక్షరాల్తో వ్రాసి వుంది పార్క్ బైట రోడ్డుమీద వచ్చే పోయే జనం కనబడ్తున్నారు

"నీకున్న అనుభవంతో- చౌకబారు స్నేహాల్తో నువ్వు ఈ అభిప్రాయానికి వస్తే నేనేం చెప్పలేను" అన్నాడు సుబ్బారావ్, "నువ్వు మనస్ఫూర్తిగా ప్రేమించటానికి సిద్ధపడినప్పుడే- అవతలివైపు నుంచి కూడా నువ్వు ప్రేమని ఎక్స్‌పెక్ట్ చెయ్యొచ్చుగానీ నువ్వేమో స్నేహాన్ని ఒక అనుభవంకోసం తీసుకొని ఆ అమ్మాయిని మాత్రం సిన్సియర్‌గా ప్రేమించమంటే ఎలా?"

"నాకు ప్రేమమీదకాన్ఫిడెన్స్‌లేదు"

"అది నీ దురదృష్టం. నీకు తటస్థపడిన అమ్మాయిలు అటువంటివాళ్ళు"

"ప్రపంచంలో అమ్మాయిలందరూ అటువంటి వాళ్ళే"

"అంటే నీకే అమ్మాయిని చూపించినా ఆమెని ప్రేమలోకి దింప కుండా అనుభవించగలవా?"

"రెణ్ణిముషాలపని" విశ్వాస్ నవ్వేడు.

అదేటైమ్‌కి దారిన పోతున్న ఓ అమ్మాయిని చూపించి "అదిగో ఆ అమ్మాయినితీసుకుందాం ఉదాహరణకి ఆమెని ఎన్నిరోజుల్లో ప్రేమలోకి దింపగలవ్?" అన్నాడు సుబ్బారావ్.

చాలా సాధారణంగా వుంది ఆ అమ్మాయి. లోయర్ మిడిల్‌క్లాస్‌కి కొద్దిగా తక్కువగా ఓణీ-పరికిణీ వేసుకొంది. పరికిణీ మాసింది. ఓణీ కొద్దిగా చినిగి వుంది.

"ఆ అమ్మాయిని ట్రాప్ చెయ్యటానికి నాకు పదిరోజులు చాలు" విశ్వాస్ దృఢంగా అన్నాడు,

"సరే అయితే" సుబ్బారావ్ లేచేడు "కలకత్తానుంచి నేనుతిరిగి వచ్చేటప్పటికి అంటే నెలరోజుల్లో ఆమెని ట్రాప్ చెయ్యి చూద్దాం"

"బెట్"

"బెట్"

◆ ◆ ◆

ఆ అమ్మాయి పేరు సుబ్బలక్ష్మి అని తరువాత తెల్సింది. దానికికొద్దిగా కూడా కష్టపడనవసరం లేకపోయింది.

సుబ్బారావ్‌ని పార్క్‌లో వదిలి, అతడు ఆమెని ఫాలో అవుతూ చేతిలో పుస్తకం వంక చూస్తే పేరు తెలిసింది. యస్. యూ.. బి..బి... తరువాత యల్....

ఆరోజు ఆమెఇల్లుచూసి, మరుసటి రోజు సాయంత్రం ఆవీధి మొదట్లో నిలబడ్డాడు. దాదాపు రెండుగంటలు గడిచినా ఆమె కనబడలేదు చీకటిపడింది. ఆమె ఇంట్లోంచి బైటకి రాలేదు నిరాశగా ఇంటికొచ్చేడు.

మరుచటి రోజు కూడా యిలానే జరిగింది.

అతడికి అనుమానం వచ్చింది. అసలాఇల్లో కాదో అని. చిన్న పెంకుటిల్లు అది. అరుగున్న ఇల్లు. కప్పు ఏక్షణాన్నైనా కూలిపోయేటట్లు వుంది. అతడు తన మీదతనే విసుక్కున్నాడు. ఇలా వీధి మొదట్లో నిలబడటం అతనికికొత్త అదీ గాక ఓసామాన్యమైన అమ్మాయి కోసం ఇంతటైమ్‌వృథా పర్చటం!

అతడు స్కూటర్ సీటుమీదే కూర్చొని జేబులోంచి సిగరెట్ వెలిగించాడు, ఆవీధి తాలూకు హీరోలను కొంతా-ఇతడివైపే వోరగా చూసుకొంటూ నాలుగయిదుసార్లు నడిచేరు. అతడికి నవ్వొచ్చింది. కొంచంమెత్తగా కనబడేవాళ్ళు నిలదీస్తారు. అతడికిదంతా థ్రిల్లింగ్‌గావున్నా-ఇంకోవైపు సమయం గురించి ఆందోళనగా వుంది, ఇంకాఇరవైఏడు రోజులేవుంది పందేనికి గడువు.

అంతలో అతడు సిటారుగా అయ్యేడు. అరుగుల మధ్య నున్న మెట్ల మీదుగా ఆమె దిగుతూంది. ఎక్కడికో వెళ్ళటానికి తయారుగావుంది అతడు ఆమెని వెంబడించేడు-స్కూటర్ మీద నెమ్మదిగా.

దాదాపు అరగంట నడిచి, ఆమె బజార్ జంక్షన్‌కి వచ్చింది, తలవంచుకొని సాగిపోతుంది. ఎక్కడా ఇటూ అటూ చూడలేదు ఓ బట్టలషాపులోకి ప్రవేశించింది. విశ్వాస్ జేబుతడిమి చూసుకొన్నాడు, యాభై రూపాయలున్నాయి. లోపలికి ప్రవేశించాడు.

షాప్‌లో ఆమె పక్కనించి వెళ్తూ పరిశీలనగా చూసేడు, పలచటి చెక్కిళ్ళు-చేతులకి మట్టిగాజులూ.... అతడిజీవితంలో అతడెప్పూడూ ఇలాటి అమ్మాయి కోసం నెలరోజులు వేస్ట్ చెయ్యలేదు అయితే ఈ అమ్మాయి కళ్ళలో ఏదో ఆకర్షణ వుంది.

దాదాపు నాల్గుగజాల దూరంలో ఆమెకోసం గుడ్డచింపుతున్నాడు షాపువాడు. ఆమెఅటేచూస్తూంది.

"ఛూడండి" అన్నాడు విశ్వాస్

ఆమెఉలిక్కిపడటం స్పష్టంగా కనబడింది. చప్పున తలెత్తిచూసింది,

"వీటిలో నాకేది సెలెక్ట్ చెయ్యాలో తోచడంలేదు కొంచంఏరిపెడ్తారాప్లీజ్."

ఆమె ఓక్షణంతెల్లబోయి, అతడి దగ్గరగా వచ్చింది. పది చీరలు ఆమె ముందుపడేసేడు. కొంచంసేపు ఆమె వాటివైపు పరీక్షగా చూసితలెత్తి "ఆమె ఏరంగులో వుంటారు" అన్నది.

"మీలాగే తెల్లగా.. పట్టుకొంటేకంది పోయేలా"

ఆమెక్షణం నిదానంగా అతనివైపు చూసింది. అతడెందుకో గిల్టీకాన్షస్‌గా ఫీలయ్యేడు తన అతిశయోక్తి ఆమె గ్రహించిందన్న భావన.

అయిదు నిముషాల్లో ఆమె ఎన్నిక పూర్తయింది. ఆ అయిదు నిమషాలూ ఆమెవైపే చూస్తూన్నాడు అతడు. ఆమె తలెత్తి "ఇది ఎలా వుంది?" అని అడిగింది. అతడు మాట్లాడలేదు. అతడు తదేకంగా తననే చూస్తున్నాడని ఆమె గ్రహించి తలవంచుకొన్నది. గ్రహించాలని అతడి వుద్దేశ్యం కూడా.

"నచ్చలేదా"

గులాబిరంగు. నిజంగా బావుంది అమాటే అన్నాడు.

"ఎంత"అమె షాప్ వాడినిఅడిగింది

"నలభై రెండు"

ఆమె అతడి వైపుతిరిగింది. "అంత చేయదు ముప్పైఅయిదు ఇవ్వొచ్చు" అన్నది.

ఆమె వ్యక్తిత్వం అతడికి ముచ్చట కల్గించింది. బేరమాడటం తమ ఫేషన్‌కు భంగకరం అనిభావించే ఈరోజుల్లో ఒక అపరిచిత వ్యక్తికోసం ఆమె అలా అనటం అతడికి ఆనందంతో కూడిన ఆశ్చర్యాన్ని కల్గించింది

బేరం ముప్పైఏడుకి సెటిల్ అయింది ప్యాకెట్ ఇచ్చి బైటకి వస్తూవుంటే అతను "రండి కాఫీతాగి వెళ్ళుదురు గాని" అన్నాడు, అమెకొంచం బిత్తర పోయి "వద్దు వద్దు" అన్నదికంగారుగా.

అతడు ప్రాక్టికల్ "ఈరోజు మీరు అయిదు రూపాయలు 'సేవ్' చేసేరు. రావాలి" అన్నాడు.

కొంచెం బలవంతం మీద ఆమె వప్పుకుంది.

హోటల్లో కూర్చొన్నాక అడిగేడు "మీ పేరు"

"సుబ్బులు"

"సుబ్బులక్ష్మి?"

"కాదు సుబ్బులే" ఆమె తనపేరు చెప్పుకోవటంలో చిన్నతనం కనబడ లేదు.

"ఏం చదువుతున్నారు?"

థర్డ్‌ఫారం పాసయ్యేను. కుట్టుట్రైనింగ్ అవుతున్నాను" అని "మీరు" అంది. ఆమెకి అమాత్రం కుతూహలం కలగటం అతనికి బావుంది చెప్పేడు అప్పుడే ఆగుడ్డ తనచెల్లెలికి అనికూడా చెప్పేడు.

కాఫీలయ్యేక ఆమె మెట్లుదిగుతూ "అరె సిటీబస్ వచ్చేసింది" అని అతని వైపు తిరిగి "వస్తాను" అన్నది.

"ఎప్పుడు? ఎక్కడికి?"

ఆమె సీరియస్‌గా చూడబోయి నవ్వేసి 'ఉంటాను' అని బస్‌వైపు వెళ్ళిపోయింది,

అతడటే చూస్తూ "చాలు ఈరోజు సాధించింది తక్కువేమి కాదు" అని అనుకొన్నాడు.

♦ ♦ ♦

నిజమే. అతడు సాధించిందితక్కువేమీకాదు. అమరుచటి రోజు కుట్టు సెంటర్‌దగ్గర అతను ఆమెని కవలటం యాదృచ్ఛికమూ కాదు. అపైన ఆమె కల్పినప్పుడు.... రెండు రోజులతర్వాత అతని పుట్టినరోజు అదేరోజు కావటమూ విచిత్రంకాదు.

అరోజు అతిబలవంతంమీద ఆమె డిన్నర్‌కి వప్పుకొంది.

"మీరుచలాన్ని చదివేరా?" భోజనంచేస్తూంటే అడిగేడు. ఆమెతో హోటల్‌కి రావటం అతడికి ఇబ్బందిగానేవుంది. అంటే అమ్మాయితో కల్పి తిరగటం ఎవరైనా చూస్తారేమో అని కాదు:- ఇటువంటి ఎనిమిదోక్లాస్‌అమ్మాయితో తిరగటం తనస్నేహితులుచూస్తే పరువుపోతుందని భయం.

"ఎవరూ?" అంది.

"చలం" అన్నాడు. మగవాడు తన మనసులోకోర్కె చెప్పటంకోసం చలాన్ని వాడుకోవటం—చలం ఉదాత్త రచనలు ఇటువంటి చౌకబారు పరిస్థితుల్లో ఉపయోగపడటం తెలుగుదేశం చేసుకొన్న దురదృష్టం.

ఆమె తలెత్తిచూసింది "చలం—అంది, చాలాకాలం క్రితం చదివేను, ఏమిటో నాకేమీ అర్థంకాలేదు, అంటే వ్రాసింది అర్థం కాలేదనికాదు. ఏం చెప్పాలనుకున్నాడు అర్థంకాలేదు."

"మీకెవరంటే ఇష్టం?"

"హెర్మింగ్‌హేస్ తెలుగు అనువాదాలు కొన్నిచదివేను. సిద్ధార్థ, ఇంకో అరటిందో...." అమెచెప్పుకుపోతూంది. అతడు ఆమెవైపు చూశాడు. సామాన్యంగా కనబడే అమ్మాయి—వెనుక....

అతడు తన ఆలోచనల్ని తనలో దాచుకొని "రేపు పిక్నిక్ వెళ్దాం అన్నాడు.

---

### చెక్—ఎండార్సింగ్

మా అవిడపేర నేను ఊరునుంచి ఓ బేరర్‌చెక్ పంపాను. దాన్ని బ్యాంక్‌కు పట్టుకెళ్ళింది. కౌంటర్‌లో యిచ్చింది, చెక్ వెనక 'ఎండార్స్' చేయమన్నాడు గుమస్తా."మావారు ఊళ్ళోలేరుఆయన పంపిందేయిది." అంటూ కొంచెంకోపంగా, గట్టిగానే అందిట. "అదికాదమ్మా, మీవారికి ఉత్తరాలు వ్రాసేప్పుడు సంతకం చేస్తారే! అలా యీచెక్ వెనక చేయండి" అన్నాడు పాపం గుమస్తా వెంటనే మీఅవిడ చెక్‌వెనక సంతకం చేసియిచ్చేసింది- 'మీభార్య, సత్య' అని గుమస్తా గుడ్లుతేలేశాడు.

---

## దణ్ణాలు..దణ్ణాలు

భర్తలు తప్పులు చేయడం చాలా మంచిది- వాళ్లు అల్లా తప్పులు చేస్తూండక పోతే మరోపనిలేక మన తప్పుల్ని వెదుకుతూ కూర్చుంటారు. అందుకే ఆ దేవుడికి దణ్ణాలు పెట్టుకోవాలంతా....

---

ఆమె తలెత్తి "ఇంకానయం" అంది.

"ఏం?"

"ఏం వొద్దు"

అతడు బలవంతం చెయ్యలేదు, ఇంకా ఇరవైనాలుగు రోజులుంది తొందర్లేదు.

ఈఇరవైనాలుగు రోజుల్లోనూవాళ్ళు మరింతదగ్గరయ్యేరు, అయితే అదంతా అతడి ప్రొఫెషనల్‌టచ్‌తో కూడిన చేష్టలు, అమ్మాయిల్ని చక్కిలగింతలు పెట్టె ఫీలింగ్స్; చక్కటి మాటలు.... అన్నికలిసిన దగ్గరితనం,

అమరుచటిరోజు సుబ్బారావ్ వచ్చే రోజు. ఆవిషయం అతడికి జ్ఞాపకం లేదు. మాటల సందర్భంలో ఆమే అంది—"రేపు ఒకటోతారీఖుకదా"అని అప్పుడు గుర్తొచ్చింది అతడికి. —ఇంక ఒకరోజే.... మరుచటిరోజు సుబ్బారావు వచ్చేస్తున్నాడు, ఒకటోతారీఖు,

"ఈరోజుసాయంత్రంమాతోటకెళ్దాం

"ఎక్కడ"

"ఇక్కడికి ఎనిమిదిమైళ్ళదూరంలో వుంది సాయంత్రం వెళ్ళివద్దాం"

సరేనంది.

అతడు హుషారుగాలేచిసాయంత్రం కోసం అరేంజిమెంట్స్ చేసేడు. ఫ్రెండ్ నడిగి కారు తీసుకొన్నాడు. పళ్ళూ, ఫ్లాస్క్‌లో కాఫీ. మిగతా సామానూ, అన్ని కార్లోసర్దేడు.

తోటవైపు వెళ్తూండగా, కార్లో అడిగేడు. "రాత్రికి అక్కడే వుండిపోదాం"

"అమ్మో—"

"ఏం పర్లేదు."

"నాకిష్టం లేదు" అన్నది ఆమె, అసలిలా రావటంకూడా ఇష్టంలేదు. కానీ రానంటే మీరు బాధపడ్తారనివస్తున్నాను"

కారుతోటలో గెస్టుహౌస్ ముందు ఆగింది. అతడు పళ్ళబుట్ట, ఫ్లాస్కు లోపలపెట్టించాడు. కూలీతో, రూపాయిచ్చి కూలిని సిగరొట్స్‌కోసం పంపించేడు.

మామిడి చెట్టుమీదనుంచి వస్తున్న గాలి ఆహ్లాదకరంగావుంది. ఎక్కడో కోకిల ఒంటరిగా కూస్తూంది.

అతడు ఆమెదగ్గరగావెళ్ళి భుజాల మీద చేతులువేసి ముద్దు పెట్టుకోబోయేడు,

"వద్దు—"

"ఏం?"

"పెళ్ళయిన తర్వాత అనుభవించవల్సినవన్నీ ఇపుడే అయిపోతే ఇక తరువాత ఏం మిగిలివుంటుంది మనకి?"

అతడికి చెళ్ళున చరచినట్టయింది.

"మనం....పెళ్ళా" అన్నాడు అస్పష్టంగా,

ఆమె తెల్లపోవటం అతడికే స్పష్టంగా కనిపించింది. ఆ షాక్‌నుంచ తేరుకోకుండానే .... "కాకపోతే ఇదంతా దేనికి?" అన్నది.

ఒక్కక్షణం-ఒక్క క్షణమే ఆలోచించాడు అతడు. స్ప్లిట్‌సెకండ్....క్షణం లో వెయ్యి ఆలోచనలను హెర్మెంగ్ హెస్‌నవల సిద్దార్థ....ఆమె తనపేరు చెప్పడంలో నిజాయితీ-ఆమె అమాయకత్వం—చిరిగిన పరికిణీని కప్పే ప్రయత్నం ఏదీ చేయకపోవటం-., అతడు తల విదిలించేడు .... ఆమె తనమీధ అభిప్రాయాన్ని తనని పెళ్ళి చేసుకోబోయే వాడిగానే ఏర్పరచుకొన్నదన్న మాట. —ఆమె ప్రపంచంలో పెళ్ళి కాకుండా వేరేగా ప్రేమించటం-కనీసం అబ్బాయితో స్నేహం చేయటంలాంటి అలోచనల ప్రసక్తి కూడాలేదు ఆలోవర్ మిడిల్‌క్లాస్ అమ్మాయిని తనో కాగితంపువ్వులా భావించి ఆడుకోవాలనుకున్నాడు. ఆ అమ్మాయికి ఆలోచన్లు వుండవనీ-అనుభవాల్ని సరదాగా తీసుకొంటుందనీ అనుకొన్నాడు ఇక్కడ సమస్య క్లాస్ కాన్ఫ్లిక్ట్‌కాదు. అర్టిస్టోక్రసీ అతడికి నేర్పిన అహం కరిగిపోతున్న క్షణం....

క్షణం పూర్తయింది.

అతడులేచి 'పద' అన్నాడు. ఆ అమ్మాయి తేరుకోకముందే కారులోవచ్చి కూర్చున్నాడు. నిముషం తరువాత ఆమె వచ్చింది.

కారు పూరివైపు సాగి పోయింది. ఐదునిమిషాలు గడిచేక పక్కసీట్లోంచి చప్పుడు వినిపిస్తే స్టీరింగు మీదనుంచి దృష్టి తిప్పేడు. ఆమె మొహం చేతుల్లో దాచుకొని వెక్కివెక్కి ఏడుస్తూంది.

"సారీ" అన్నాడు

అయిదునిముషాల తర్వాత ఆమె ఏడుపు ఆపింది. కళ్ళు తుడుచుకొని. "అసలు నాదేతప్పు. మీరు నాలో ఏం చూసి నాతో స్నేహంచేసేరో ఆలోచించనేలేదు. పెళ్ళివరకూ వెళ్ళింది నా ఆలోచన". అని విషాదంగా నవ్వి, "మీరు పెళ్ళిచేసుకుంటానని అనాడే అనివుంటే, దేనికైనా వప్పుకొనేదాన్నేమో అంత మూర్ఖంగా నమ్మేను — థాంక్స్. నన్ను రక్షించారు" అంది.

అతడు నొచ్చుకొంటూ "సారీ" అన్నాడు. "నేను చెడిపోయినవాణ్నే కానీ, దుర్మార్గుణ్ణి కాను"

కారు వీధిమొదట్లో ఆపుచేసేడు.

"మళ్ళీమనం కలుసుకోలేకపోవచ్చు కానీ ఈ నెలనిమాత్రం నేను మర్చిపోలేను. గుడ్‌బై ఫ్రెండ్. ఫరెవర్"

ఆ మరుసటిరోజు స్టేషన్‌కి అదే కార్లో వెళ్లేడు సుబ్బారావుని రిసీవ్ చేసుకోడానికి.

విశ్వాస్ మళ్లీ మామూలు విశ్వాస్‌లా వున్నాడు. పూలపర్టు వేసు కొన్నాడు, నోట్లో సన్నగా ఇంగ్లీషుపాట.

సుబ్బారావ్ ట్రైన్‌దిగుతూనే సుబ్బారావ్ అడిగిన మొదటిప్రశ్న "ఆఅమ్మాయిని గెల్చేవా?"

విశ్వాస్"కారెక్కి చెప్తాను"అన్నాడు

కారు రూమువైపు వెళ్తూంటే అడిగేడు మళ్లీ సుబ్బారావ్ మొహంలో ఎంత అపుకుందామన్న ఆగని ఆతృత కనబడ్తూంది.

విశ్వాస్ నవ్వేడు.

"నేను ఓడిపోవటం అంటూవుండదు బ్రదర్".

"నిజమా."

"ఒట్టుకావాలంటే వెనక్కిచూడు, ఆ సీట్లోవున్న నలిగిన మల్లెచెండు తోడు,"

సుబ్బారావుమొహం పాలిపోయింది. పెదవులు ఆవేశంతో వణుకుతున్నాయి. "నువ్వు .... నువ్వు రాక్షసుడివి" అన్నాడు

ఈ హఠాత్పరిణామానికి విశ్వాస్ విస్తుబోయి అప్రయత్నంగా కారు ఓ పక్కకితీసి ఆపుచేసేడు.

"ఏమిటినువ్వంటున్నది?"అన్నాడు.

సుబ్బారావ్ కారు డోర్‌తీసి క్రిందికి దిగేడు. "నన్ను కొద్దిసేపు ఒంటరిగా వుండనియ్యి."

"ఎందుకు"

"స్త్రీమీద నాకున్న అభిప్రాయం చెల్లాచెదురై పోయినందుకు"

"అంటే-"

"ఆ అమ్మాయే స్వప్న కాబట్టి"

విశ్వాస్‌కి షాక్ తగిలినట్టుయింది. విస్తుబోయి "ఆ అమ్మాయి పేరు సుబ్బులు" అన్నాడు.

"తెలుసు"

"మరి నాకెందుకు చెప్పలేదు?"

"ఏమని? నేను ప్రేమించిన ఆ అమ్మాయిపేరు సుబ్బులనీ, ఎనిమిదో క్లాసు చదివి, కుట్టుపని నేర్చుకుంటూందనీ చెప్పమంటావా?"

విశ్వాస్ నిశ్చేష్టతనుండి తేరుకొని, "కానీ-అసలేం జరిగిందంటే..." అని ఏదో చెప్పబోయేడు,

"ఇంకేం చెప్పకు—" సుబ్బారావ్ కారుడోరు బలంగా వేసేడు అతడి మొహం సర్వం కోల్పోయినట్టు వుంది రెండుజేబుల్లోనూ చేతులు పెట్టుకొని చీకట్లో కలసిపోయాడు.

విశ్వాస్ చూస్తూనేవున్నాడు, ఇంకేం చెప్పినా లాభంలేదని అతనికి తెలుసు.

□



SUBHODAYA